పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి -అనంతగిరి: గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకున్నపుడే తల్లీ బిడ్డలు ఆరోగ్య వంతంగా ఉంటారని సర్పంచ్ గుబాయి అప్పలమ్మ అన్నారు. మండలంలోని కోనపుర పంచాయితీ కరయి గ్రామంలో ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ సత్యవతి ఆధ్వర్యంలో పోషణపై అవగాహన కల్పించారు. గర్భిణి, బాలింతలు, చిన్నారులకు ఐసీడీఎస్ ద్వారా సరపరా చేస్తున్న పోషకాహార పదార్ధాలను అంగన్వాడి కేంద్ర సిబ్బంది క్రమం తప్పకుండా ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మానసి సంస్థ. ప్రతినిధి జమున, గ్రామ పెద్దలు రఘునాథ్, డొంబు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏర్పాటు చేసిన స్టాల్

గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయం

- జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు అనంత నాయక్ - పాఠశాలల సందర్శన

ప్రజాశక్తి-పాడేరు: గిరిజన సంస్కృతి, భాషలు, సాంప్రదాయాలు పరిరక్షించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి పాడేరులో పర్యటించారు. ముందుగా మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీకృష్ణా పురం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. కాఫీ, జిసిసి, వన్ ధన్ వికాస కేంద్రం స్టాల్స్ ను సందర్శించారు. జిల్లాలో కాఫీ సాగు, ఉత్పత్తి, గిరిజన రైతులు కాఫీ సాగులో పొందుతున్న ఆదాయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాఫీ, సాగు, జిసిసి సేవలు ఉత్పత్తులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మండలానికి చెందిన 113 వన్ వికాస కేంద్రాల వివరించారు. భూముల పట్టాలు పంపిణీ చేసారు. ముందుగా 30 మందికి అటవీ హక్కుపత్రాలు పంపిణీ చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు భరోసా వ్యవసాయ పెట్టుబడులు గురించి అధికారులు వివరించారు.అనంతరం 10 వతరగతి విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటి దగ్గర బాగుందా, పాఠశాలలో బాగుందా అంటూ విద్యార్థులతో ముచ్చటించారు. అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీని అధికారులు వివరించారు. భారత స్వాతంత్ర పోరాటంలో 1000 మంది గోండు గిరిజనులు ప్రాణాలను అర్పించారని చెప్పారు. అనంతరం విద్యార్థినులతో కలిసి దింసా నృత్యం చేశారు. అనంతరం స్థానిక గురుకుల కళాశాల ప్రాంగణంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్, గిరిజన సంక్షేమశాఖ డిడి ఐ. కొండలరావు, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, ఎం. వేంకటేశ్వరరావు, టిసిఆర్‌టిఎం అధికారి జి. చినబాబు, ఎస్టీ కమిషన్ అధికారులు పి.కె. పరీడా, జయంత్ జె.సరోడే, రాధాకాంత త్రిపాఠి, ఆర్.ఎస్. మిశ్రా, కురసా ఉమా మహేశ్వరరావు, పాంగి రాజారావు, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు లిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

పాడేరు : రాజ్యాంగంలో పొందిపరిచిన గిరిజన హక్కులను పరిరక్షించి, గిరిజనులకు సత్వర న్యాయం చేయడానికి జాతీయ ఎస్టీ కమిషన్ ఏర్పడిందని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు అనంత నాయక్ స్పష్టం చేసారు. ఆయన రెండు రోజుల పట్యనలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో వివిద గిరిజన సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు. నిర్ధిష్టమైన ఆధారాలతో ఫిర్యాదు చేస్తే కమీషన్ పరిస్కరిస్తుందన్నారు. గిరిజన సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు చెప్పిన సమస్యలను విన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ నిజమైన ఫిర్యాదులు వస్తే తప్పకుండా విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అల్లూరి సీతా రామ రాజు జిల్లా గిరిజన ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు నీల కంఠం మాట్లాడుతూ, షెడ్యూలు 5లో భారత రాజ్యాంగ కల్పించిన హక్కులను కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖి శేషాద్రి మాట్లాడుతూ అల్లూరి సీత రామ రాజు జిల్లాను జోన్ 1లోనే కొన సాగించాలని కోరారు. అనంతరం గిరిజన సంఘాల నేతల నుండి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్, అదనపు ఎస్పీ పి.అనిల్, కమిషన్ అధికారులు, వివిద గిరిజన సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు అనంతనాయక్

బుదరగా ఉన్న రోడ్డును పరిశీలిస్తున్న ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

మారుమూల గ్రామాలకు రహదారులు

- ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

ప్రజాశక్తి-మారేడుమిల్లి

ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాలకు రహదారులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. శుక్రవారం మారేడుమిల్లి, వై.రామవరం ఎగువ ప్రాంతంలోని కానివాడ గ్రామానికి ఘాట్ రోడ్డు ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంద గ్రామం నుండి కానివాడ గ్రామానికి సంబంధించిన ఘాట్ రోడ్డు ఆరు కిలోమీటర్లకు ఉపాధి హామీ పథకం నిధులు 4.5 కోట్లతో సిసి రోడ్డు, ఒక కిలోమీటర్ బీటీ రోడ్డు ఏర్పాటు పనులను పరిశీలించి రెండు నెలలలో ఈ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఇంజనీర్లను, సంబంధిత కాంట్రాక్టర్లను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. అనంతరం బంద గ్రామంలోని గిరిజనులకు జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు ఏర్పాటు చేయుటకు ఏ చర్యలు తీసుకున్నది సంబంధిత ఇంజనీర్లను ఆయన ఆరా తీశారు. పాఠశాలలోని విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు పెట్టాలన్నారు. కానివాడ సర్పంచ్ పల్లాల శిల్పారాణి తమ గ్రామానికి తాగునీరు బోర్లు, స్కూలు, అంగన్వాడీ శిథిలావస్థకు చేరాయని తెలిపారు. జిజిసి డిఆర్ డిపో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేంద్ర బాబు, ఎడబ్ల్యూఓ రామ తులసి, ఎంఇఒ తాతబ్బాయి దొర, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాను తదితరులు పాల్గొన్నారు. మారేడుమిల్లి. వై.రామవరం ఎగువ ప్రాంతంలోని కానివాడ గ్రామానికి ఘాట్ రోడ్డును ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు.

గుణాత్మక విద్యను అందించాలి

-జెడ్‌పిటిసి గంగరాజు

ప్రజాశక్తి -అనంతగిరి: ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు గుణత్మకమైన విలువలతో కూడిన విద్యా బోధనల అందిస్తే ఉన్నత చదువులు చదివేందుకు ఆస్కారం ఉంటుందని స్థానిక జెడ్పిటిసి గంగరాజు ఉపాధ్యాయులకు సూచించారు. మండల పరిధి ఎగువశోభ మండల పరిషత్ పాఠశాలను శుక్రవారం సందర్శించిన గంగరాజు ఉపాధ్యాయురాలు మణిమా లను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాద్యాయులు విద్యార్థులపై దృష్టి కేంద్రీకరించడంతో విద్యా ప్రమాణాలు మెరుగు పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది నవీన్, మాధురి, భార్గవి, వాలంటీర్లు పాల్గొన్నారు

మాట్లాడుతున్న గంగరాజు

పీసా చట్టంపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-పెదబయలు: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పీసా చట్టం పై సర్పంచులతో ఎంపీడీఓ పూర్ణయ్య అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చట్టలపై అవగాహనా కలిగి ఉండాలన్నారు. అప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. పంచాయతీ అభివృద్ధి జరగాలంటే గ్రామసభ, పిసా చట్టం పై అవగాహన కలిగి ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో రోసోర్స్ పర్సన్స్, అడ్వకేట్ వి మోహన్‌రావు గ్రామ సభ అధికారాలను తెలియపరిచారు. భూమి సమస్యలను గ్రామ సభ తీర్మానాలతో పరిష్కరించుకోవచ్చన్నారు. పిసా చట్టం గిరిజనులకు ఆయుధం వంటిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖదికసారి కొమ్ము కృష్ణమూర్తి, మండల ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కె.బొంజుబాబు, వైస్ ఎంపీపీ రాజబాబు, సీతాగుంట సర్పంచ్ పి మాధవరావు, కృష్ణారావు, ఆనందరావు, నాగేశ్వరరావు, అచ్చమ్మ, భాగ్యవతి, స్వాతి, సుజాత, తదితరులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న ఎంపిడిఒ పూర్ణయ్య

ఎఆర్‌ఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యునిగా రామారావు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి

ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ (ఎఆర్‌ఎం) జాతీయ సమన్వయ కమిటీ సభ్యునిగా ఎపి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు ఎన్నికయ్యారు. ఈ నెల 19, 20, 21 తేదీలలో తమిళనాడు రాష్ట్రంలో జరిగిన ఎఆర్‌ఎం జాతీయ మహాసభలో 67 మందితో జాతీయ సమన్వయ కమిటీ ఎన్నిక కాగా, ఇందులో ఎపి నుండి ఐదుగురు ఉన్నారు. వారిలో లోతా రామారావు ఒకరు. రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ సర్పంచ్‌గా రామారావు రెండు పర్యాయాలు ఎన్నికయ్యారు. గిరిజన సంఘం నేతగా గిరిజనుల హక్కులు, చట్టాలు, జీవో నెంబర్ 3, అటవీ హక్కుల చట్టం పరిరక్షణకు, గిరిజనులు, కార్మికులు, పేదల సమస్యలు పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటాల్లో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. లోతా రామారావు జాతీయ స్థాయి నాయకుడిగా ఎన్నిక కావడం పట్ల ఎపి ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కుంజం జగన్నాథం, కొండ్ల సూరిబాబు, సిఐటియు, డివైఎఫ్ఐ, అంగన్వాడీ, ఆశా యూనియన్ల నాయకులు పి.రామరాజు, టి.శ్రీను, కె.వెంకటలక్ష్మి, ఎ.అమ్మిరాజు, సర్పంచుల సమైక్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న మహేశ్వరరావు

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

- యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు జిపిఎస్ కాకుండా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేస్తామని గత ఎన్నికల్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు సిఎం జగన్ హామీ ఇచ్చారని, దాన్ని రద్దు చేయకుండా జిపిఎస్ ప్రవేశ పెట్టడం సరికాదన్నారు.పాత పెన్షన్ పథకం అమలు చేయకుండా ఇతర వేరే పెన్షన్ అమలుకు ఉద్యోగ ఉపాధ్యాయులు అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు. పాత పెన్షన్ అమలు జరిగేంత వరకు యూటీఎఫ్ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎస్.బాలకృష్ణ, జిల్లా కౌన్సిలర్‌లు సుబ్బారావు, ఎస్.కన్నయ్య, సూర్యనారాయణ కోటేశ్వరరావు, మల్లికార్జున్, బాబ్జి, రామకృష్ణ పాల్గొన్నారు.

యుటిఎఫ్ జాతాను జయప్రదం చేయండి

పాడేరు: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆవిర్భవించి 49 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని 50వ సంవత్సరంలో ప్రవేశించిన సందర్భంగా నిర్వహిస్తున్న స్వర్ణోత్సవ సంబరాల ప్రచార జాతాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ అల్లూరి జిల్లా కార్యదర్శి వి.మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాతా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభమై మన్యం జిల్లా పార్వతీ పురం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలో మీదుగా అల్లూరి సీతారామరాజు జిల్లా-పాడేరుకు 23న శనివారం మధ్యాహ్నం చేరుతుందని తెలిపారు. యుటిఎఫ్ సంఘ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ అల్లూరి జిల్లా సహా అధ్యక్షులు సిహెచ్ నాగేశ్వరరావు, ప్రధాన వి.మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.కర్రిబాబు, ఎస్.గంగధర్ తదితరులు కోరారు.

పనులు ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి -జి.మాడుగుల: మండలం గెమ్మెలి పంచాయితీ గొడుగు రాయి గ్రామానికి 35లక్షలతో రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం స్థానిక వైసీపీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, సీనియర్ నాయకులు గణపతి, .అప్పలనాయుడు వలసయ్య సత్తిబాబు సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు రామకష్ణ, జి.మాడుగుల సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీలు .సన్యాసి దొర, చిన్నారావు, సచివాలయం కన్వీనర్లు .సూర్యప్రకాష్, నాయుడు, బాలయ్యపడాల్, కొండబాబు, ప్రసాద్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుధీర్ పాల్గొన్నారు

గోదావరి రివర్ బోర్డు చైర్మన్ పర్యటన

ప్రజాశక్తి -సీలేరు, మోతుగూడెం

గోదావరి రివర్ బోర్డు చైర్మన్ ఎంకె సిన్హా ఏపీ జెన్కో హైడల్ డైరెక్టర్ ఎంవివి.సత్యనారాయణ శుక్రవారం సీలేరు కాంప్లెక్స్ పరిధి డొంకరాయి, సీలేరు, బలిమెల, మాచ్‌ఖండ్‌లో విస్తృతంగా పర్యటించారు. మాచ్‌ఖండ్, బలిమెల రిజర్వాయర్ పనితీరు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా రిజర్వాయర్లో నీటి నిల్వలు, గేట్లు పనితీరు తదితర అంశాలపై సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ బి.శ్రీధర్, ఎస్ఈ సివిల్ కెకెవి.ప్రశాంత్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుంటవాడ రిజర్వాయర్ రెగ్యులేటరీ డ్యామ్‌ను తనిఖీ చేశారు. డ్యాముల పనితీరుపై చర్చించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలపై ఆరా తీశారు. స్థానిక జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి యూనిట్లు పనితీరు, విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై ఇంజనీర్లతో చర్చించారు. జల విద్యుత్ కేంద్రంలో ఉన్న ప్యానెల్ బోర్డులను స్వయంగా పరిశీలించారు. అనంతరం గోదావరి రివర్ బోర్డు చైర్మన్ ఎంకె సిన్హా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ఒరిస్సా ఉమ్మడి నిర్వహణలో ఉన్న నదీ జలాలపై ఎటువంటి తగాదాలు లేవన్నారు. సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని అన్ని రిజర్వాయర్లు సక్రమంగా ఉన్నాయని, వాటి పనితీరు బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు.

కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

సీలేరు జల విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను స్థానిక ఏపీ జెన్కో జేఏసీ నాయకులు వై.సత్తిబాబు వై.దాలరాజు తదితరులు హైడల్ డైరెక్టర్ సత్యనారాయణ దృష్టి తీసుకొచ్చారు. ముఖ్యంగా కార్మికులు అత్యవసర సమయాల్లో ఎర్ర లీవ్ పెట్టేటప్పుడు రీ పోస్టింగ్ తీసుకోవాలంటే మోతుగూడెం సుమారు 50 కిలోమీటర్ల వరకు వెళ్ళవలసి వస్తుందని తెలిపారు. కార్మికులకు పదోన్నతులు త్వరితగతులు కల్పించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కరించడానికి హైడల్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించారు.

జలశయాన్ని పరిశీలిస్తున్న గోదావరి రివర్ బోర్డు చైర్మన్, ఎపి జేన్‌కో హైడల్ డైరెక్టర్ తదితరులు

353 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - సీలేరు : గుట్టుచప్పుడు కాకుండా తరలుతున్న 353 కిలోల గంజాయిని జికె.వీధి మండలం సీలేరులోని టిఆర్‌సి క్యాంపు సమీపాన పోలీసులు పట్టుకున్నారు. కేసు వివరాలను ఎస్ఐ రామకృష్ణ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రకు చెందిన కమరున్నీసా సికిందర్, సీలేరు పంచాయతీకి చెందిన కొర్ర జగ్గారావు, కొర్రా ధారబాబు, వంతల త్రినాధ, సీసా లైకాన్, ఒడిశా రాష్ట్రం మల్కనగిరి జిల్లా యువకుడు వెంకటేష్, చంద్రుపల్లికి చెందిన కిల్లో రాజు పలు ప్రాంతాల నుంచి గంజాయి కొనుగోలు చేసి మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు సీలేరులోని టిఆర్‌సి క్యాంపు వద్ద తనిఖీలు చేపట్టి గంజాయిని పట్టుకున్నారు. నిందితుల్లో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొర్రా ధారబాబు, కమరున్నీసా సికిందర్ పరారయ్యారు. వీరి కోసం గాలిస్తున్నారు. నిందితుల నుంచి టయోటా కారు, రూ.3 వేలు నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడ్డ గంజాయి, నిందితులతో పోలీసులు

రేఖపల్లిలో అన్న సమారాధన

ప్రజాశక్తి-విఆర్.పురం : మండల కేంద్రం రేఖపల్లిలో శ్రీగణపతి నవరాత్రి మహోత్సవాన్ని పురస్కారించుకొని ఆటో యూనియన్ అధ్వర్యంలో శుక్రవారం భారీ అన్నసమారాదన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ట దాతలు తాటి గోపాలరావు కుటుంబ సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు రేవు నాగేశ్వరరావు, ముత్యాల అప్పన్న బాబు, పొడ్డుల సత్తిబాబు, బాగుల బాలు, బాగుల రాజు, ములకాల కిషోర్, సివగిరి రామకృష్ణ, ముత్యాల పులి రాజు, గంగుల నాగు (నాగేశ్వరరావు), బాగుల కృష్ణ, బాగుల చక్రపాణి, బొర్రా సూర్య, గూటాల శివ, శివగిరీ శ్రీను, వాస్ ముత్యాల సత్యనారాయణ, గూటాల రమేశ్ కుమార్, యూనియన్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అన్న సమారాధనలో పాల్గొన్న ఆటో యూనియన్ సభ్యులు

విశాఖ ఉక్కు పరిరక్షణ యాత్రపై ప్రచారం

ప్రజాశక్తి-కొయ్యూరు : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం సిపిఎం చేపట్టిన ఉత్తరాంధ్ర జిల్లాల బైక్ యాత్ర జయప్రదం చేయాలని కోరుతూ కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ కేంద్రంలో శుక్రవారం జరిగిన వారపు సంతలో ఆ పార్టీ నాయకులు కరపత్ర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం నాయకులు వై.అప్పలనాయుడు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 20 నుండి 29 వరకు జరుగుతున్న ఈ బైక్ యాత్ర 25, 26 తేదీల్లో అల్లూరి జిల్లాలో సాగునుందని చెప్పారు. 26న చింతపల్లి నుండి లంబసింగి మీదుగా కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ గ్రామాల గుండా బైక్ యాత్ర నర్సీపట్నం చేరుకుంటుందని, ఈ యాత్రలో ప్రజలు, యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అనే నినాదంతో మరో పోరాటానికి సిద్ధం కావాలని, యాత్ర ముగింపు సందర్భంగా 29న కూర్మన్నపాలెంలో జరుగు భారీ బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నిమ్మలపాలెం శాఖ కార్యదర్శి గెమ్మెలి సానా, నాయకులు గెమ్మెలి రాజు, కళ్యాణం, తాంబేలు చిట్టిబాబు, పిలుపు,మల్లేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

10వ రోజుకు టిడిపి నిరాహార దీక్ష

ప్రజాశక్తి రంపచోడవరం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల చేయాలని కోరుతూ 'బాబు కోసం మేము సైతం" అంటూ మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ,ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 10వ రోజుకు చేరింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు కారం సురేష్ బాబు, అడబాల బాపిరాజు, ఏ మోహన్, మట్టా మెహర్ బాబా, గొర్లె సునీత, మాగాపు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

తప్పని డోలీ మోత

డోలీలో తరలిస్తున్న కుటుంబీకులు

ప్రజాశక్తి- ముంచింగిపుట్టు: మండలంలోని ఏనుగురాయి పంచాయతీ కిమ్మాలమామడి గ్రామంలో గర్భిణీ పెట్టియా శైలజకు పురిటి నొప్పులు రావడంతో డోలీలో రెండు కిలోమీటర్ల దూరం కుటుంబ సభ్యులు మోసుకొని ప్రధాన రహదారి వద్దకు చేర్చారు. కూత వేటు దూరంలో కిమ్మల మామిడి ఉన్నప్పటికీ కనీస రోడ్డు సౌకర్యం లేదు. గురువారం అర్ధ రాత్రి 2 గంటలకు డోలి మోత తో గర్భిణీ స్త్రీనీ మోసుకొని హాస్పిటల్ కు తరలించారు. 108 అంబులెన్స్ అందుబాటులో లేక పోవడంతో కుటుంబ సభ్యులు అనేక అవస్థలకు గుర్తై ఆటోలో ముంచింగి పుట్టు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అధికారులు, పాలకులు స్పందించి తుమ్మలమామిడి గ్రామానికి రహదారి నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

జెఎసి ఆధ్వర్యంలో రిలే దీక్షలు

దీక్షను చేపడుతున్న నేతలు

ప్రజాశక్తి -పాడేరు: ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో పలు డిమాండ్ల పరిష్కారం కోసం ఐటిడిఏ ఎదుట శుక్రవారం వివిధ ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు రిలే దీక్షలను చేపట్టాయి. ఆదివాసీలకే నూరు శాతం ఉద్యోగ అవకాశాలు, ఏజెన్సీలో ఏకలవ్య గురుకులాల్లో నియమించిన గిరిజ నేతర ఉపాధ్యాయులను తొలగించి, ఆదివాసి అభ్యర్థులను నియమించాలని నేతలు డిమాండ్ చేశారు. ఆశ్రమాలలో పనిచేస్తున్న సిఆర్టిలను రెగ్యులర్ చేయాలని, విద్యార్థుల మరణాలను అరికట్టాలన్నారు.

నకిలీ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాల జారీపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ రిలే దీక్షలో వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు బి సింహాచలం, రావుల జగన్ మోహన్, కే చిట్టిబాబు, కే.ధనుంజయ్, సిహెచ్ నాగేశ్వరరావు, ఎం రామకృష్ణ, వి సలీం, దేవుడు, పాల్గొన్నారు, ఈ దీక్షలకు మద్దతుగా ఆదివాసి జేఏసీ కన్వీనర్ రామారావు దొర ఆధ్వర్యంలో పాడేరులో భారీ ర్యాలీ నిర్వహించారు.

1న రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-పాడేరు: వచ్చేనెల 1న విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 17వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్ష కార్యదర్శులు బమ్మిడి చిన్ని కృష్ణ వంజంగి త్రినాథ్ రావు నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ కుటుంబ సభ్యుడు ఈ సమావేశంలో పాల్గొనడానికి అనుమతినిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని వారు తెలిపారు.

ఈ మేరకు రెవిన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతి ఉత్తరువులను అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి వారు తీసుకువచ్చారు. జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు కౌన్సిల్ సమావేశంలో పాల్గొనేందుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు గ్రామ రెవెన్యూ సహాయకుడి నుండి డిప్యూటీ కలెక్టర్ వరకు రెవెన్యూ ఉద్యోగులందరూ ఈ సమావేశానికి హాజరు కావచ్చునని వారు విజ్ఞప్తి చేశారు.

గిరిజనుల సమస్యలపై వినతుల వెల్లువ

వినతిపత్రాన్ని ఇస్తున్న నేతలు

ప్రజాశక్తి- పాడేరు: ఏజెన్సీ లో పర్యటించిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు అనంత్ నాయక్ ను స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎల్.సుందర్రావు కే రాధాకృష్ణ, పి చిన్నారావు, శుక్రవారం స్థానిక పీఎంఆర్ సిలో కలిసి పలు గిరిజన సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు గిరిజన సంక్షేమశాఖ - ఐటిడిఏ పాడేరు పరిధిలో 2022 - 23 విద్యా సంవత్సరంలో ఆశ్రమాల్లో గిరిజన విద్యార్థుల మరణాలపై జ్యూడిషియల్ విచారణ నిర్వహించాలని, ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని కోరారు. గిరిజనేతరులకు ఎస్టీ బోగస్ సర్టిఫికేట్లు జారీ చేసిన అధికారులకుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, జి.ఓ 3కి చట్టబద్ధత కల్పించాలని, గిరిజనులకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఏజెన్సీ 11 మండలాల్లో ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లు లేకపోవడంతో గత 2022-23 విద్యా సంవత్సరంలో సుమారు 20 మందికి పైగా విద్యార్థులు మరణించారని, ఆశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్లు లేకపోవడంతోనే మరణాలు పెరిగాయన్నారు. 2నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. ఆదివాసీల ప్రయోజనాలను రక్షించవలసిన అధికారులకు రెవిన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతూ ఆదివాసీలకు తీరని ద్రోహం చేస్తూ రెవిన్యూ అధికారులు విచ్చలవిడిగా నకిలీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్న పరిస్థితిని వివరించారు. జారీచేసిన అధికారులపై తక్షణ క్రిమినల్ చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలలన్నారు.

యువతలో సేవాభావానికి ఎన్ఎస్ఎస్ కీలక భూమిక

గీతం ప్రో వైస్ ఛాన్సలర్ గౌతమ్‌రావు

ఎన్ఎస్ఎస్ వార్షికోత్సవాలనుప్రారంభిస్తున్న గీతం ప్రోవీసీ

ప్రజాశక్తి- మధురవాడ: గాంధీ మహాత్ముని శతజయంతి ఉత్సవాలలో భాగంగా 50ఏళ్ల కిందట దేశంలో ప్రారంభమైన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యువతను సమాజ సేవకులుగా చైతన్య పరచడంలో కీలక భూమిక వహిస్తోందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రో వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. సామాజిక బాధ్యతగా ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఏజ్ కేర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎన్ఎస్.రాజు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా యువతలో సమాజం పట్ల అవగాహన, సమస్యలను అర్థం చేసుకునే తత్వం, నాయకత్వ లక్షణాలు, బృందాలుగా పనిచేసే సామర్థ్యం పెరుగుతాయన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ గీతంలో 22 ఎన్ఎస్ఎస్ యూనిట్ల ద్వారా రెండు వేల మందికి పైగా వలంటీర్లు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమన్నారు. సేవాభావం గల యువతను ప్రోత్సహించడానికి కార్పొరేట్ రంగం ఆసక్తి కనబరుస్తోందన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సంఖ్యను రానున్న కాలంలో రెండింతలుగా పెంచుతామని సమీప గ్రామాలను, ప్రభుత్వ పాఠశాలలను దత్తత స్వీకరించి పోషకాహార లోపాలను అధిగమించడం, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను, వలంటర్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ వలంటీర్లకు సర్టిఫికెట్లను డాక్టర్ ఎన్ఎస్.రాజు, స్కూల్ ఆఫ్ లా డీన్ ప్రొఫెసర్ అనితారావు అందజేశారు.

కృష్ణమూర్తి కుటుంబానికి సిపిఎం ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందజేస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - ఆరిలోవ : సిపిఎం సీనియర్ నేత వి.కృష్ణమూర్తి కుటుంబానికి సిపిఎం విశాఖ, అనకాపల్లి జిల్లా కమిటీల తరపున రూ.2.15 లక్షల ఆర్థికసాయాన్ని ఆయా జిల్లాల పార్టీ కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, కె.లోకనాథం అందజేశారు. శుక్రవారం ఆరిలోవలోని కృష్ణమూర్తి ఇంటికి వెళ్లిన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, నాయకులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, వి.నరేంద్రకుమార్, ఎస్.రంగమ్మ, సూర్యమణి, శంకరరావు, సత్యనారాయణ తదితరులు, కృష్ణమూరి భార్య అన్నపూర్ణ, కుమారుడు మోహన్, కుమార్తె వాణిలను పరామర్శించారు. ఆర్థికసాయం చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ పూర్తికాలం పార్టీలో పనిచేసిన కృష్ణమూర్తి కుటుంబాన్ని అన్ని విధాలా పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందన్నారు.

ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ కార్యదర్శిగా, అకౌంటెంట్‌గా, సుదీర్ఘ కాలం పనిచేసి, నిబద్ధత, నిజాయితీకి మారుపేరైన కృష్ణమూర్తి సేవలను స్మరించారు. ఆరిలోవలో పార్టీ, ప్రజాసంఘాల బలోపేతానికి, పేదలకు ఇళ్ళు, ఇళ్ల పట్టాల కోసం కృష్ణమూర్తి ఎనలేని కృషి చేసారన్నారు. ఆయన బాటలోనే తన భార్య అన్నపూర్ణ, పిల్లలు పార్టీ, ప్రజాసంఘాల్లో పనిచేస్తున్నారన్నారు.

పోలీసుల తనిఖీలు

డ్రోన్‌ను వదులుతున్న పోలీసులు

ప్రజాశక్తి- జి.మాడుగుల: మావోయిస్ట్ పార్టీ 19వ వారోత్సవాల నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. అల్లూరి జిల్లాతో పాటు సరి హద్దు రాష్ట్రాల్లోని అటవీ ప్రాంతాల్లో పోలీస్ కూంబింగ్ పార్టీలు సంచరిస్తున్నాయి. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధి నుర్మతి గ్రామ పరిసరాల్లో శుక్రవారం స్థానిక ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో కల్వర్టులు, బ్రిడ్జిలు, ప్రధాన రోడ్లలో ఎలక్ట్రానిక్స్ డివైస్, డ్రోన్లతో పోలీస్ బృందాలతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. గ్రామాల్లోకి గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

ఎంపిడిఒ పర్యటన

ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి- జి.మాడుగుల: మండలంలో సోలభం పంచాయతీ ఎస్.పెదబయలు గ్రామంలో శుక్రవారం స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యటించారు. గ్రామంలో మొబైల్ ఆధార్ సెంటర్, పాఠశాలను సందర్శించి సమస్యలపై ఆరా తీశారు. ఆయన వెంట పలు శాఖల అధికారులు ఉన్నారు.

పేదలకు ప్రభుత్వం అండ

సమస్యలు తెలుసుకుంటున్న మత్స్యలింగం

ప్రజాశక్తి - పెదబయలు : మండలంలో వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రేగం మత్స్యలింగం శుక్రవారం పలు గ్రామ పంచాయతీ కేంద్రాలను సందర్శించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు అనంతరం వనభంగి పంచాయతీ వై.పెడపల్లి, .గలగండ పంచాయతీ గశాబు, శిరసపల్లి గ్రామాలను సందర్శించారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా అందుతున్నాయా లేదా తెలుసుకొన్నారు. బడుగు బలహీన వర్గాలకు వైస్సార్సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చిన్న చిన్న పొరపాట్లతో అసలైన లబ్ధిదారులకు పథకాలు చేరలేదని, సచివాలయంలో సరి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ రామ మూర్తి, రామచందర్, యువజన నాయకులు పాంగి కామరాజు, చంటి, కిల్లో కొండలరావు, కొర్ర మల్లేశ్వరరావు, పాంగి చినబాబు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

వడ్డిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి-జి.మాడుగుల: సిద్ధి వినాయక చవితి సంబరాల్లో భాగంగా మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక మండపం వద్ద సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అన్న సమారాధన చేపట్టారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం సుమారు వెయ్యి మంది భక్తులు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న సత్యనారాయణ

పంపు స్టోరేజ్ ప్రాజెక్టుకు త్వరలో పూర్తిస్థాయి అనుమతులు

ప్రజాశక్తి - సీలేరు : సీలేరు కాంప్లెక్స్ పరిధి సీలేరులో రూ.11,800 కోట్లతో పంపు స్టోరేజ్ ప్రాజెక్ట్ (టన్నెల్ ప్రాజెక్టు) నిర్మాణానికి చర్యలు వేగవంతం చేస్తున్నామని, నవంబర్ డిసెంబర్ నాటికి పూర్తిస్థాయి అనుమతులు వస్తాయని ఏపి జోన్‌కో హైడల్ డైరెక్టర్ ఎంవివి.సత్యనారాయణ తెలిపారు. సీలేరు కాంప్లెక్స్ పర్యటనకు వచ్చిన శుక్రవారం సీలేరు వచ్చిన ఆయన స్థానిక జల విద్యుత్ కేంద్రం మెయిన్ కంట్రోల్ రూమ్‌లో విలేకర్లతో మాట్లాడారు. ఈ ప్రాజెక్టుకు టెండర్లు పిలవడం జరిగిందని, విధివిధానాలతో వెబ్‌సైట్‌లో పొందుపరిచామని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి టెండర్ల ప్రక్రియ పూర్తయి ప్రాజెక్టు పనులు మొదలు పెట్టడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టుపై ఇంతకుముందే సీలేరులో ప్రజాభిప్రాయ సేకరణ జరిగిందని, విధివిధానాలతో కూడిన క్లియరెన్స్ సంబంధిత శాఖల నుంచి వచ్చిందని పేర్కొన్నారు. ఇంకా ఫారెస్ట్, పర్యావరణ అనుమతులు రావాల్సి ఉందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు బలిమెల, గుంటవాడ డొంకరాయి రిజర్వాయర్లలో నీరు పుష్కలంగా ఉందని తెలిపారు. ఈ ఏడాది సీలేరు కాంప్లెక్స్‌లో విద్యుత్ ఉత్పత్తికి ఎటువంటి డోకా ఉండదన్నారు. సీలేరు జల విద్యుత్ కేంద్రంలో నాలుగో యూనిట్ మరమ్మతులకు గురైందని, దాని మరమ్మతులకు సంబంధించిన పరికరాలు అందుబాటులో రాగానే యూనిట్‌లో అమర్చి వినియోగంలోకి తీసుకొస్తామని చెప్పారు. పోల్లూరు జల విద్యుత్ కేంద్రంలో 250 మెగావాట్లు చొప్పున రెండు యూనిట్లు నూతనంగా నెలకొల్పడానికి టెండర్ల ప్రక్రియ ఇంతకుముందే పూర్తయిందని, దానికి సంబంధించిన సివిల్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ సివిల్ కెకెవి.ప్రశాంత్ కుమార్, ఈఈలు బాలకృష్ణ, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఏడిఈ అప్పలనాయుడు, ఏఈ క్యాంపు సురేష్, ఇంజనీర్లు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - సీలేరు : జీకే వీధి మండలం సీలేరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీలేరు పంచాయతీ పరిధి దుర్గావీధి, పోలీస్ స్టేషన్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి సౌమ్య మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురికి గొంతుల్లో నీటి నిల్వలు ఉంటే దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయని తెలిపారు. వీటి వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, మెదడువాపు తదితర వ్యాధులు సోకే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంటి పరిసరాల్లో మురుకగుంతులు ఉంటే వెంటనే పూడ్చివేయాలని సూచించారు. ఎవరికైనా జ్వరాలు సోకినట్లయితే వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి సంప్రదిస్తే వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ 42 బెటాలియన్ డిఎస్పి సురేష్, హెల్త్ సూపర్వైజర్ త్రినాధ్, ఏఎన్ఎం దేవి, ఆశా వర్కర్లు కరుణమణి, వసంత, సంగీత తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన బిజెపి నాయకుడు

ప్రజాశక్తి - రంపచోడవరం : టిడిపి రంపచోడవరం నియోజవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి సమక్షంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుంజం స్వామి దొర శుక్రవారం టిడిపిలో చేరారు. మంచి విజన్ ఉన్న నాయకులు చంద్రబాబు అని, అటువంటి నాయకులు రాష్ట్ర భవిష్యత్తుకి ఎంతో అవసరమని, అందుకే టిడిపిలో చేరానని స్వామిదొర తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, కారం సింహాచలం, కారం శేషాయమ్మ, వీక నాగన్న దొర, తెల్లం భద్రం, వసంత లక్ష్మి, బాపన దొర పాల్గొన్నారు.

స్ఫూర్తిదాయకం.. ఉక్కు పోరాటం

దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న ఐద్వా కార్యకర్తలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రెండేళ్లకుపైగా సాగుతున్న ఉద్యమం ఎంతో స్ఫూర్తిదాయకమైందని ఐద్వా విశాఖ జిల్లా అధ్యక్షులు బి.పద్మ అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శుక్రవారానికి 902వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఐద్వా కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆమె మాట్లాడుతూ నాటి విశాఖ ఉక్కు ఆవిర్భావ పోరాటాన్ని గుర్తుచేశారు. చారిత్రక పోరాట నేపథ్యమున్న స్టీల్‌ప్లాంట్‌ను మోడీ ప్రభుత్వం అమ్మేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని స్పష్టం చేశారు. ఉక్కు ఉద్యమాన్ని తదేక స్ఫూర్తితో ముందుకు తీసుకువెళ్లడం గొప్ప విషయమని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలే దేశానికి పట్టుగొమ్మలన్న విషయాన్ని మరువరాదన్నారు. ఆ సంస్థలు ఉంటేనే మహిళలకు ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. ప్రైవేటీకరణ జరిగితే ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 29న ఉక్కు నగరంలోని త్రిష్ణా మైదానంలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి వై.సత్యవతి, నాయకులు ఆర్.వరలక్ష్మి, కె.మణి, ఎ.పుష్పాంజలి, సాహూ, కె.వేణు, కె.అనురాధ, బి.భారతి, శారద, ఎ.సంజు, లక్ష్మి పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం కూడలి వద్ద..

ఉక్కునగరం : విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలి వద్ద జరుగుతున్న రిలే దీక్షలు శుక్రవారానికి 953వ రోజుకు చేరాయి.

జాతీయ స్థాయి చెస్ టోర్నీ లోగో ఆవిష్కరణ

లోగో ఆవిష్కరిస్తున్న వైవి.సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్ విశాఖ అసోసియేషన్, కెన్ ఫౌండేషన్, విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ సహాయ సహకారాలతో విశాఖ నగరంలో అక్టోబర్ 1 నుంచి 7వ తేదీ వరకు జరిగే అండర్ 11 జాతీయ స్థాయి చెస్ చాంపియన్‌షిప్ లోగోను టిడిపి మాజీ ఛైర్మన్, వైసిపి రీజనల్ కో - ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ టోర్నీలో 27 రాష్ట్రాలకు చెందిన 500 మందికిపైగా క్రీడాకారులు పాల్గొననున్నట్టు నిర్వాహకులు తెలిపారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఎసి ఇండోర్ స్టేడియం (విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్)లో ఈ పోటీలు జరుగనున్నట్లు వెల్లడించారు. ఈ ఛాంపియన్ షిప్‌కు కెకె.రాజు గౌరవ ప్రాటన్‌గా వ్యవహరించనున్నారని, వైశాఖి డెవలపర్స్, సంధ్యా మెరైన్స్ వారు స్పానర్లుగా వ్యవహరిస్తున్నారని అసోసియేషన్ సభ్యులు కెవివి.శర్మ, భీమారావు, మునికంఠరావు, బాబూరావు తదితరులు తెలిపారు.

కుట్టు శిక్షణ సర్టిఫికెట్ల పంపిణీ

కుట్టు శిక్షణ సర్టిఫికెట్లతో మహిళలు

ప్రజాశక్తి-విఆర్.పురం

మండలంలోని సంతపాకల వద్ద నున్న షాలోమ్ ప్రేయర్ హౌస్‌లో జీవన్ పరివర్తన్ ట్రస్ట్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందిన 150 మంది మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ డైరెక్టర్ సంజయ్ దలవాయి మాట్లాడుతూ స్త్రీ ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఆమె సంపాదన కూడా అవసరమన్నారు. స్థానిక దైవజనులు బి.డేవిడ్, ట్రస్ట్ సౌత్ ఇండియా సూపర్ వైజర్ ప్రవీణ్ కాంత్ మాట్లాడుతూ కుటుంబాల పోషణకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో భద్రాచలం పట్టణానికి చెందిన గ్రేస్ గాస్పెల్ చర్చి పాస్టర్ జి.సాల్మన్ రాజు, టీచర్ స్వర్ణలత, జోసెఫ్, సుశీల రూతు స్టన్ బి.శాంతి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

భాస్కరరావు పార్థివదేహంపై జెండా కప్పి నివాళ్లర్పిస్తున్న నాయకులు

సిపిఎం నాయకులు కుంజా భాస్కరరావు మృతి

ప్రజాశక్తి-విఆర్.పురం : మండలంలోని కుంజావారిగూడెంకు చెందిన సిపిఎం నాయకులు కుంజా భాస్కరరావు (58) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. భాస్కరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. భాస్కరరావు మృతి చెందారన్న సమాచారం తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు కారం సుందరయ్య, భీమయ్య. గంగరాజు, కుంజా రాజయ్య, సవలం మారయ్య తదితరులు ఆ గ్రామానికి చేరుకొని భాస్కరరావుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ భాస్కరరావు మొదటి నుండి ఎంతో క్రమశిక్షణతో ఉద్యమాల్లో పాల్గొనేవారని, శాఖ కార్యదర్శిగా ఉంటూ అనేక విధులు నిర్వహించేవారని కొనియాడారు. భాస్కరరావు ఆశయాలను సాధనకు ప్రతి ఒక్క నాయకుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు మాట్లాడుతూ భాస్కరరావు మృతి సిపిఎంకు తీరని లోటన్నారు. ఆయన కుటుంబానికి ఎప్పుడు సిపిఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అలనంతరం సిపిఎం జెండాను భాస్కరరావు భౌతికాయంపై కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సోడి మల్లయ్య స్థానిక పార్టీ శాఖ సభ్యులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

తాత్కాలిక టీచర్ల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-రంపచోడవరం : రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ పరిధిలోని 6 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన ఉపాధ్యాయుల నియామకానికి విశ్రాంత ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు సంబంధిత అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిజిటిలో ఖాళీలు తెలుగు-2, ఇంగ్లీష్-2, మ్యాథమెటిక్స్-2, సోషల్-2, పిజిటిలో ఖాళీలు ఇంగ్లీష్-1, మ్యాథమెటిక్స్-2, ఫిజిక్స్ కెమిస్ట్రీ-2, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్-2 ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల విశ్రాంత (రిటైర్డ్) బోధన సిబ్బంది దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు వై.రామవరం ఈఎంఆర్ స్కూల్ ప్రిన్సిపల్‌ను, లేదా 9490876026 నెంబర్‌ను లేదా, tag.yrm@gmail.comని మెయిల్‌ను సంప్రదించాలని కోరారు.

వర్షానికి కారుతున్న యూనియన్ బ్యాంకు భవనం

ప్రజాశక్తి-మోతుగూడెం : చింతూరు మండలం, మోతుగూడెం గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంకు భవనం సరైన నిర్వహణ లేక పైకప్పు అంతా పాడైపోవడంతో వర్షానికి కారిపోతుంది. పై కప్పు నుండి వర్షపు కారుతుండడంతో బ్యాంకు సిబ్బంది విధులకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. కంప్యూటర్లు, ఎలక్ట్రికల్ సామగ్రి వర్షపు నీటిలో తడిసిపోతున్నాయి. దీంతో బ్యాంకు సిబ్బంది బరకాలు కట్టి ఖాతాదారులకు సేవలు అందిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్యాంకు పైకప్పు మరమ్మతులు చేసి వర్షానికి కారిపోకుండా చర్యలు తీసుకోవాలని బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు కోరుకుంటున్నారు.

ఇగ్నో అడ్మిషన్ల గడువు పెంపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో జులై 2023 విద్యాసంవత్సరానికిగానూ వివిధ దూర విద్యా కోర్సులతో పాటు ఆన్లైన్ కోర్సులలో ప్రవేశాల కోసం గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకూ పెంచినట్టు వర్సిటీ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.